క్లుప్తంగా

సేవా నాయక్‌కు పురస్కారం

బొమ్మలరామారం : మండలంలోని తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు మాలోత్ సేవానాయక్ శనివారం ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ సాధించిన సేవానాయక్.. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆంగ్లంలో మెళకువలు నేర్పుతూ, నైపుణ్యంతో కూడిన బోధన అందించారు. ఆయన సేవలను గుర్తించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వంశీ టీవీ, మో ఆర్ట్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఎక్స్‌క్లూజివ్ స్టార్ అవార్డు- 2023 అందజేశారు. సేవానాయక్‌ను పాఠశాల అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

గోలిగూడెంలో ఇంటింటికీ సీపీఎం


కరపత్రం అందజేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని పులిగిల్ల మధిర గోలిగూడెంను నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని గోలిగూడెంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకిటి వెంకట్ రెడ్డి,బుగ్గ చంద్ర మౌళి, ముత్యాలు, తిరుమల్ రెడ్డి, మారబోయిన నరసింహ, నరసింహ రెడ్డి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

భువనగిరిటౌన్ : మండలంలోని హన్మాపురం గ్రామంలో శ్రీ బీరప్ప కురుమ సంఘం భవన నిర్మాణ పనులను సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ ఏనుగు సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆముదల రమేష్, వెంకటరెడ్డి, రాకేలా సంతోష్, శ్రీనివాస్, బాలయ్య, దయ్యాల నర్సింహ, రమేష్, రాజు, మల్లేష్, సత్యనారాయణ, మల్లేష్, భూపాల్, చంద్రయ్య, చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం


అన్నదానం చేస్తున్న సామ రవీందర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం శివస్వాములకు సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాన్నదానం చేశారు. అనంతరం గురుస్వామి సుర్వి సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో 55 మంది శివస్వాములు ఇరుముడి ధరించి శ్రీశైలంయాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, రాజమల్లేశం, లంగారు రాజు, లక్ష్మణ్, శివ, దుర్గ, బాలు, కిషన్, సాయి, శేఖర్, కిషన్, మహేశ్, సాయి, హేమంత్, నరేశ్, బుద్దేశ్, ధనుంజయ్య, శ్రీను, మురళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంత్‌సేవాలాల్ జయంతికి రావాలని ఆహ్వానం


ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గిరిజన నాయకులు

తుర్కపల్లి: మండల కేంద్రంలో నిర్వహించనున్న సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆదివారం సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డీసీసీబీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధరవత్ హరినాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉత్సవాలను రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, ప్రవీణ్‌నాయక్, సర్పంచ్ బిచ్చు నాయక్, శ్రీనివాస్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ


మైక్‌సెట్ బహూకరిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

రామన్నపేట : శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కొలువైఉన్న మల్లన్నగుట్ట అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని నార్మాక్స్ డైరెక్టర్ మండడి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మందడి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మల్లన్నగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయానికి మైక్‌సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండ మల్లయ్య, అర్చకులు బేతోజు సత్యనారాయణశాస్త్రి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై రయ్..రయ్

- అద్దంలా చిట్యాల – భువనగిరి రోడ్డు
- పూర్తయిన మరమ్మతులు
- తీరిన ప్రయాణికుల కష్టాలు

రామన్నపేట : అడుగడుగునా గుంతలు.. కోతకు గురైన అంచులు.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి భయానక స్థితులు.. కొద్దిరోజుల క్రితం వరకు చిట్యాల – భువనగిరి రోడ్డు పరిస్థితి. ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగిపోయాయి. మూడేళ్ల నిరీక్షణ తర్వాత రోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో ప్రజలకు ప్రయాణ కష్టాలు తొలగిపోయాయి. రోడ్డు అద్దంలా తయారు కావడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

డివిజన్ పరిధిలో..

రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలో రామన్నపేట శివారు నుంచి వలిగొండ మూసీ బ్రిడ్జి వరకు రోడ్డు అధ్వానంగా ఉండేది. అడుగడుగునా మోకాళ్లలోతు గుంతలు ఏర్పడ్డాయి. అనేక చోట్ల కోతకు గురైంది. ఎంతో మంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు.గడిచిన రెండేళ్ల కాలంలో తుమ్మలగూడెం శివారులో ముగురు యువకుల బైక్‌లు అదుపుతప్పి పడిపోయి మృత్యువాత పడ్డారు. మరీ ముఖ్యంగా బోగారం, తుమ్మలగూడెం, కమ్మగూడెం, నాగారం గ్రామాల మధ్య ప్రయాణం చేయాలంటే నరకం కనిపించేది. కమ్మగూడెం వద్ద వర్షాలు పడినప్పుడల్లా పైనుంచి వచ్చే వరదతో రోడ్డు కోతకుగురై


రామన్నపేట శివారులో..


తుమ్మలగూడెం వద్ద..

రాకపోకలు నిలిచిపోయేవి.

రూ.4 కోట్లతో మరమ్మతులు

చిట్యాల నుంచి తుమ్మలగూడెం శివారు వరకు 15.6 కి.మీ రోడ్డు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం రూ.4.08కోట్లను గత డిసెంబర్‌లో మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం నెలరోజుల క్రితం సంబంధిత కాంట్రాక్టర్ మరమ్మతు పనులను ప్రారంభించి 7మీటర్ల పొడవు గల బీటీరోడ్డుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశారు. అలాగే తుమ్మలగూడెం – కమ్మగూడెం మధ్య కల్వర్టు నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల రూ.90 లక్షలు మంజూరయ్యాయి. అదే విధంగా కమ్మగూడెం నుంచి వలిగొండ మూసీ వంతెన వరకు 3.6 కి.మీ రోడ్డు మరమ్మతులకు మరో రూ.1.20 కోట్లు మంజూరైనట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు.

రద్దీగా చిట్యాల– భువనగిరి రోడ్డు..

చిట్యాల నుంచి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణం వరకు 43.3 కి.మీ పొడవునా ఆర్‌అండ్‌బీ రోడు మొదట్లో సింగిల్ రోడ్డుగా ఉండేది. రహదారి రద్దీ పెరుగుతున్న కొద్ది విడతల వారీగా డబుల్‌రోడ్డుగా విస్తరించారు. విజయవాడ – ముంబయి– వరంగల్ జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉంది. గుట్ట, నార్కట్‌పల్లి, నల్లగొండ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ప్రతీ 15 నిమిషాలకు ఒకటి నడుస్తుంటాయి.అధికారుల గణాంకాల ప్రకారం నిత్యం ఈ రోడ్డుగుండా ఐదువేలకు పైగా వాహనాలు తిరుగుతున్నాయి.

ఇబ్బందులు తొలగిపోయాయి



రోడ్డుపై ఆటో నడపలేక చాలా ఇబ్బంది పడ్డాం గుంతల్లో ఎత్తేస్తదని ప్రయాణికులు ఆటో ఎక్కడానికి సంకోచించేవారు. సంపాదించిన దాంట్లో సగం రిపేర్లకే అయ్యేది. ఎదురుగా పెద్దవాహనం వస్తే రోడ్డు దిగాలంటే కుదరకపోయేది.రోడ్డు మరమ్మతులు పూర్తికావడంతో ఇబ్బందులు తొలగిపోయాయి.

–మోటె లక్ష్మణ్, ఆటోడ్రైవర్, రామన్నపేట

ఎమ్మెల్యే చొరవతోనే నిధులు మంజూరు



రోడ్డు మరమ్మతులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో నిధులు మంజూరు అయ్యాయి. ప్రయాణీకుల ఇబ్బందులు స్వయంగా చూసిన ఎమ్మెల్యే నిధులకోసం గట్టిగా ప్రయత్నించి సాధించారు. పనులు వేగంగా పూర్తికావడం హర్షణీయం. భవిష్యత్‌లో రోడ్డును నాలుగులేన్లుగా విస్తరించాలి.

–అంతటి పద్మ, సర్పంచ్ బోగారం

మరమ్మతులు పూర్తయ్యాయి



15.6 కి.మీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. రామన్నపేట టౌన్ పోర్షన్‌లో రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు కావడంతో 13.6కి.మీ మరమ్మతులు చేయడం జరిగింది. తుమ్మలగూడెంలో ప్రమాదకర మూలమలుపు వద్ద రోడ్డును వెడల్పు చేయడం జరుగుతుంది.

– పి.రాజశేఖర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ రామన్నపేట

డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

బొమ్మలరామారం : వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం, ఓబీసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు కడకాంచి రమేష్ అన్నారు. మండలంలోని మర్యాల, మైలారం గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆలయన పాల్గొని మాట్లాడారు. కుటుంబ పాలనతో అవినీతిలో కూరుకుపోయిన బీఆర్‌కు గుణపాఠం చెప్పి బీజేపీకి పట్టం కట్టాలన్నారు. బీజేపీ రైతులతో పాటు కౌలు రైతులకు రైతు బంధు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి,రంగా రామాగౌడ్, చీర గణేష్, తూంకుంట గణేష్, ఆరె కుమార్, ఎలబోయిన రవి శంకర్,మేకల మల్లేష్, ము త్యాల సురేందర్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, ముక్కెర్ల గణేష్, ఆరే కృష్ణ బైరగోని మహేష్ గౌడ్, గూలారి నర్సింహ, పరిధ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపన ఉత్సవాలు


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి : పట్టణంలోని శ్రీరాంనగర్‌లో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన గోవిందా క్షేత్ర ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం కొనసాగాయి. శ్రీనివాసాచార్య శిష్యబృందంచే మూర్తి కుంభ స్థాపనం, చతుస్థాన, అర్చనలు, అరణి మంధనం అగ్ని ప్రతిష్ఠావేద ఇతిహాస పురాణస్తోత్ర దివ్య ప్రబంధ పారాయణ మూర్తి మంత్రహోమం, మనోన్మానశాన్తి హోం పూర్ణహుతి కార్యక్రమాలు ప్రధాన అర్చకులు రుష్యవరం నరేష్ ఆలయ చైర్మన్ నాయిని కృష్ణ, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాగభూషణం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ధనుంజయ్, ము రళి, రవికాంత్, సోమేశ్, రమేష్, కౌన్సిలర్ స్వాతిమహేష్, సతీష్ పాల్గొన్నారు.

రమణేశ్వరంలో శివలింగాల ప్రతిష్ఠాపన

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివలింగాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆదివారం సిద్దగురు రమణానంద మహర్షి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 36 విశేష ద్రవ్యాల సమర్పణ, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. హోమాలు నిర్వహించారు.

బీటీరోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి

వలిగొండ : మండలకేంద్రం నుంచి సుంకిశాల మీదుగా పులిగిల్ల వరకు ధ్వంసమైన బీటీరోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకుడు కిష్టయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి సుంకిశాల మీదుగా పులిగిల్ల వరకు ధ్వంసమైన బీటీ రోడ్డుకు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం


కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ రాజగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రాజగోపాలస్వామి, రుక్మిణీదేవి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆదివారం ఉదయం హోమం, పొన్న సేవ, విమాన రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షుడు సుర్వి జగన్, సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉప సర్పంచ్ ఉడుతల సాయిరాం, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, నాయకులు నోముల మాధవరెడ్డి, గరిసె జంగయ్య, పెద్దిరెడ్డి యాదగిరి, ఎదునోజు రాము, గడ్డం రాజు, గరిసె వెంకటేశ్, రాజారాం, నల్ల నర్సింగ్‌రావు, శంకరయ్య, పానుగంటి లింగస్వామి, వాసు, పబ్బు యాదయ్య, నర్సింహ, వారాల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న రవీందర్

వలిగొండ : ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. ఆదివారం మండలంలోని అరూర్ లో ఆ సంఘం సభ్యులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో గొల్ల కురుమల ఖాతాలలో నగదు జమ చేసి మూడు నెలలు దాటినా ఖాతాలను ఫ్రీజ్ చేయడంతో నగదు డ్రా చేయలేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు, బుగ్గ చంద్రమౌళి, ఎల్లముల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, మల్లేశ్, జక్కల మత్స్యగిరి, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఆలె చిరంజీవి

చౌటుప్పల్ : ఛత్రపతి శివాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవి అన్నారు. శివాజీ జయంతోత్సవాలకు సంబంధించి కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శివ, శ్రీరాములు, శ్రీశైలం, సాయి, ప్రేమ్, సురేందర్, నర్సి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం భిక్షపతికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 56వేల చెక్కును ఆదివారం ఎమ్మె ల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మారమేష్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ : భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక బాలికల గురుకులం పాఠశాల, సర్వేల్ గురుకులం విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదివారం భారత్ వికాస్ పరిషత్ కొమురం భీం శాఖ అధ్యక్షుడు చీకూరి వెంకటేశం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలు రాయాలి

భువనగిరిటౌన్ : ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలు రాయాలని భువనగిరి పట్టణ ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణం కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శి సంగు వినిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, నాయకులు ఈర్ల రాహుల్, చింతల శివ, నేహాల్, రేహాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు : విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ పస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక వీఆర్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్‌పీఏ జిల్లా జనరల్ సెక్రెటరీ, యూటీఎఫ్ సీనియర్ నాయకులు బొమ్మకంటి బాలరాజు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు నాగరాజు, కంతి విక్రమ్, ఆదె సూర్జిత్, వడ్డెమాను విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ స్కూల్‌లో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందెల రాజేష్, పవన్, భగత్, శివ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల జ్యోతి బస్,పోలేపాక విష్ణు, వంశీ, భాస్కర్, మణికంఠ,రంజిత్,రాకేష్,ఉపేందర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, రాజ్‌పెరియార్, శ్రీనివాస్, ప్రకాష్, మనోజ్, విఘ్నేష్, శ్రావణ్ పలువురు నాయరకులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : పరీక్ష రాస్తున్న విద్యార్థులు


మోత్కూరు : టాలెంట్ టెస్ట్ రాస్తున్న పదో తరగతి విద్యార్థులు


బీబీనగర్ : టాలెంట్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులు


వలిగొండలో..

పరీక్షలంటే భయాన్ని తొలగించేందుకు టాలెంట్ టెస్ట్ దోహదం

మోత్కూరు : పరీక్షలంటే భయాన్ని తొలగించేందుకు టాలెంట్ టెస్ట్‌లు దోహదం చేస్తాయని ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేషం అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన టాలెంట్ టెస్టు పరీక్షలో భాగంగా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని 8 మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టాలెంట్ టెస్టు నిర్వహించగా సుమారు 2 వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు శ్రీను, హన్మంతు, పోలీస్ కానిస్టేబుళ్లు నాగార్జున, మహేష్, ముత్తయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు నిఖిల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిద్దగోని పరమేశ్, గంగదేవి సాయినాథ్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులలో దాగియున్న ప్రతిభను మెరుగుపర్చడానికి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. కాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పగిళ్ల లింగారెడ్డి, నీలకంఠం, శివకుమార్, మండల శ్రీధర్, గుమ్మడి గణేశ్, నాగరాజు, అంజలి, శ్వేత, లమంచా మధు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మాతృశ్రీ హై స్కూల్‌లో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ర్యాకల శ్రీశైలం, విద్యార్థి సంఘం నాయకులు అఖిల్,విగ్నేష్,సాయిరామ్,శిరీష,పూజ, అక్షిత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలలో ఆదివారం 1990–91బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాశరథి పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడారు. పూర్వ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలతో జన్మభూమి రుణం తీర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను ఆత్మీయంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అంకల యాదగిరి, తవుటం భిక్షపతి, అచ్యుత్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 – 2002 బ్యాచ్ కి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఒకరికొకరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, యాదయ్య, నరసింహ, వీరయ్య, మల్లేశం, ధనుంజయ, వెంకటేశం పూర్వ విద్యార్థులు పాండు, అరుమూర్తి, గణేష్, రవి, చారి, శేఖర్, శ్యామ్, సుజాత, అనిత పాల్గొన్నారు.

ఆలేరు : మండలంలోని టంగుటూరు గ్రామంలో వైఆర్ఎం జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 2002–2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు


ఆలేరురూరల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

యాదాద్రిలో కాసాని జ్ఞానేశ్వర్ పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం దర్శించుకున్నారు. ముఖ మండపంలో ఉత్సవ మూర్తులకు నిర్వహించిన అష్టోత్తర, సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌కు ఆచార్యులు ఆశీర్వచనం చేశారు. అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

వంశరాజుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలయ్య



భువనగిరి : వంశరాజుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన పబ్బాల ఉప్పలయ్యను ఆదివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఒంటెద్దుల బాల నరసింహ, కోశాధికారి పబ్బాల రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశ రాజుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

వలిగొండ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బంగ సునీల్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హమారా ప్రసాద్ ఇటీవల అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అతడిపై పీడీయాక్టు నమోదు చేయాలన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌కు మరమ్మతులు


మరమ్మతులు చేసిన ప్లాట్‌ఫామ్

సాక్షి ఎఫెక్ట్..

రామన్నపేట : రామన్నపేట ఆర్టీసీ బస్టాండ్ బస్టాండ్ దుస్థితిపై సాక్షి దినపత్రికలో జనవరి 26న అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్ శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం బస్టాండ్ భవనంపై దెబ్బతిన్న రేలింగ్ స్థానంలో కంటే గోడను నిర్మించి క్యూరింగ్ చేస్తున్నారు. అదేవిధంగా ఫ్లాట్‌ఫామ్‌లకు మరమ్మతులు చేశారు. షాపింగ్‌కాంప్లెక్స్ నుంచి వచ్చే మురుగునీరు నిలువకుండా డ్రెయినేజీ మరమ్మతులు చేయించి మోరం పోయించారు.

హమాలీ సంఘ భవనం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లిలో హమాలీ సంఘ భవనాన్ని ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు నర్సింహులు, మల్లేశం, వెంకటేశ్, రాంరెడ్డి, స్వామిగౌడ్, మల్లేశ్, యాకుబ్, సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.